# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

**చెన్నుపాటి భవన్, గగన్‌మహల్ రోడ్ నం. 7, దోమల్‌గూడ, హైదరాబాద్-29**

Ph .No: **27677242** Fax No: **27650366**. **email: aputf2000@yahoo.com; website : www.aputf.org**


**సర్క్యులర్ నెం.17/20011-12** Dt. 28.11.2011

**కామ్రేడ్స్ !**

1. రాష్ట్ర కేంద్రం బాధ్యుల సమావేశం ది.27.11.2011న జరిగింది. జిల్లాల బాధ్యతలు పని విభజన జరిగింది. ఆ జిల్లాలో రాష్ట్ర ఆఫీసు బేరర్లు జిల్లా ప్రధాన బాధ్యులతో సంప్రదించి. వారి జిల్లాలోని సమస్యలు, నిర్మాణ విషయాలు, రిపోర్టులు రాష్ట్రకేంద్రం నుండి కేటాయించబడిన బాధ్యులకు తెలియజేయండి.

| | | |
|---|---|---|
| సి.హెచ్. సుభాష్ చంద్రబోస్ | : | ప॥గో, కృష్ణ, హైదరాబాద్ |
| ఎన్.నారాయణ | : | నల్గొండ,ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ |
| పి.బాబురెడ్డి | : | నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడప |
| ఐ.వెంకటేశ్వరరావు | : | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూ॥గో |
| సి.హెచ్.రవి | : | ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్ |
| ఎం.కె.దత్ | : | గుంటూరు, రంగారెడ్డి, అనంతపురం, కర్నూలు |

2. **కార్డుక్యాంపైన్ :** కొన్ని ప్రధాన సమస్యలపైన నవంబరు 15నుండి 30 వరకు ముఖ్యమంత్రికి '2 లక్షల పోస్టు కార్డుక్యాంపైన్' చేయాలనుకున్నాము ఇక మూడురోజుల గడువు మాత్రమే ఉంది. లక్ష్యాన్ని పూర్తి చేసేవిధంగా ఈ గడువు లోపల కార్టుక్యాంపైన్ పూర్తి చేయాలి జిల్లా నుండి ఎన్నికార్డులు పోస్టు చేసిందీ వివరాలు రాష్ట్ర కేంద్రానికి తెలియజేయాలి.
3. **చలో అసెంబ్లీ :** రెండవ దశ పోరాట కార్యక్రమంగా డిసెంబరు 7న చలో అసెంబ్లీ నిర్వహించాలి. కార్యకర్తలు గాకుండా సమస్య బాధితులను ఈ పోరాటానికి సమీకరించాలి. కోటాలు : హైదరాబాద్ 150, రంగారెడ్డి 150, నల్గొండ 200, ఎం.నగర్ 100, మెదక్ 100, ఆదిలాబాద్ 50, కరీంనగర్ 30, నిజామాబాద్ 50, వరంగల్ 100, ఖమ్మం 100, శ్రీకాకుళం 20, విశాఖపట్నం 10, విజయనగరం 25, తూ॥గో 100, ప॥గో 100, కృష్ణ 150, గూంటూరు 150, ప్రకాశం 75, నెల్లూరు 50, చిత్తూరు 50, అనంతపురం 50, కడప 30, కర్నూలు 75.
4. **చెన్నుపాటి వర్ధంతి :** అన్ని మండల శాఖలు, జిల్లా శాఖలు చెన్నుపాటి వర్ధంతి సభలను డిసెంబరు నెలలో నిర్వహించాలి
5. **శతజయంతి ఉత్సవాలు:** చెన్నుపాటి శతజయంతి సందర్భంగా జనవరి నుండి ఏప్రిల్ వరకు అన్ని జిల్లాల్లో చెన్నుపాటి శతజయంతి ఉత్సవాలు నిర్వహించాలి. రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో జూలైలో గుంటూరులో నిర్ణయించినచోట జరుగుతుంది.
6. **రాష్ట్ర విస్తృత కార్యవర్గసమావేశం :** ప్రతినిధులు అందరూ సకాలంలో హాజరుకావాలి. అందుకనుగుణంగా ప్రయాణ ఏర్పాటు చేసుకోవాలి. కుటుంబాలతో వచ్చేవారిరు ఎంతమందో వివరాలు రాష్ట్ర కేంద్రానికి (యుటియఫ్ మేనేజరు 9490300569) తెలియజేయాలి. విస్తృతకార్యవర్గ సమావేశాలు సందర్భంగా రెండవరోజు జరిగే మహిళా సదస్సుకు తూ॥గో, ప॥గో, శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణా జిల్లాల నుండి మహిళలను సమీకరించాలి.
7. విద్యా చట్టం - 2011ను తెలుగులో అనువదించి అందుబాటులో ఉంచాలని ఎస్.సి.ఇ.ఆర్.టికి ప్రాతినిధ్యం చేసాము. కొద్ది రోజుల్లో అది వెబ్ సైట్‌లో పెడ్తామన్నారు. దీన్ని అధ్యయనం చేసి సూచనలు పంపాలి.
8. రాష్ట్ర విస్తృత కార్యవర్గానికి నివేదికలు డిసెంబరు 11వ తేదీన ఫైనల్ చేయబడతాయి. జిల్లాకు సంబంధించిన సభ్యత్వ, జనరల్ ఫండు వివరాలు వెంటనే తెలియజేయాలి. రాష్ట్రమహాసభ నుండి జిల్లాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలు వివరాలు వ్రాతపూర్వకంగా మెయిల్ గాని, ఫ్యాక్స్ ద్వారాగాని వెంటనే పంపండి.

**(ఐ.వెంకటేశ్వరావు)**

ప్రధాన కార్యదర్శి